# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ ఆదివారం 08 డిసెంబర్ 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 138

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

**సిఎస్ శాంతి కుమారితో కెప్టెన్ అజయ్ భేటీ**






# యువతకు ఉద్యోగాలిచ్చి రుణం తీర్చుకుంటున్నాం

- కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష పాత్రను పోషించారా?
- గెలిస్తే ఉప్పొంగడం... ఓడితే కుంగిపోవడమా కేసీఆర్?
- కేసీఆర్ స్థాయికి కుంగిపోవడం తగదు
- ఓడిపోగానే ఫాంహౌస్‌కు వెళ్లిపోయారు
- కేసీఆర్ గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలి వెళ్లారు

2లో

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నల్గొండలో కాంగ్రెస్ విజయోత్సవ సభ నిర్వహణ మీరు దొంగల బండి ఎక్కితే మీపై ఉన్న గౌరవం పోతది కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్‌కు సూచన బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

# తెలంగాణలో మార్పు భాజపాతోనే సాధ్యం

- ఎన్నికలు ఎక్కడ జరిగినా భాజపా
- జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా

**హైదరాబాద్:** తెలంగాణలో మార్పు భాజపాతోనే సాధ్యమవుతుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు. 13 రాష్ట్రాల్లో భాజపా, 6 రాష్ట్రాల్లో ఎన్డీయే కూటమి పాలిస్తోందన్నారు. జమ్మూకశ్మీర్‌లో అత్యధిక సీట్లతో విపక్షంలో ఉన్నాం.. ఎన్నికలు ఎక్కడ జరిగినా భాజపా గెలుస్తుందన్నారు. మహారాష్ట్రలోనూ ఎన్డీయే కూటమి అధికారంలోకి వచ్చిందని.. తెలంగాణలోనూ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. హైదరాబాద్ సరూర్‌నగర్‌లో నిర్వహించిన భాజపా బహిరంగ సభలో నడ్డా ప్రసంగించారు.'కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోంది. ప్రాంతీయ పార్టీలపై ఆధారపడిన పార్టీ కాంగ్రెస్. భాజపాతో నేరుగా తలపడ్డ ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ గెలవలేదు. రేవంత్ ప్రభుత్వం ఏడాది పాలనలో అన్ని వర్గాలను మోసం చేసింది. ఆటో డ్రైవర్లకు రూ.12వేలు ఇస్తామని మోసం చేసింది. ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చింది. రూ.15వేల రైతు భరోసా ఇవ్వలేదు. రైతు కూలీలకు రూ.12వేలు ఇస్తామని మాట తప్పింది. ప్రతి మహిళకు రూ.2,500 ఇస్తామని ఇవ్వలేదు. షాదీ ముబారక్ ద్వారా రూ.లక్ష నగదు, తులం

బంగారం ఇస్తమని దగా చేసింది' అని విమర్శించారు. కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పాటు భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు సభలో పాల్గొన్నారు.

# మీ పోరాటానికి అండగా ఉంటాం

- ప్రభుత్వం వేధింపులను మానుకోవాలి
- బాధితుల డిమాండ్లను పరిష్కరించాలి
- లగచర్ల బాధితుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం
- అసెంబ్లీ సమావేశాల్లో లగచర్ల అంశం లేవనెత్తుతాం
- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కేటీఆర్‌ను కలిసిన లగచర్ల భూసేకరణ బాధితులు

**లగచర్ల భూసేకరణ అంశాన్ని అసెంబ్లీలో లేవనెత్తుతామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు.**



2లో



2లో

**తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై వివాదం**



2లో

**స్కూల్ బాత్‌రూంలో యాసిడ్?**



2లో

**చెరువులోకి దూసుకెళ్లిన కారు.. ఐదుగురు యువకుల జల సమాధి**

# తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రండి

- 9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ
- కెసిఆర్‌ను ఆహ్వానించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్రంలో ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. ఈనెల 9న సచివాలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి మాజీ సీఎం కేసీఆర్‌కు ఆహ్వానం అందింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను కలిసి రాష్ట్ర ప్రభుత్వం తరఫున బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆహ్వానం అందజేశారు. ముందుగా సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్ హౌస్‌కు చేరుకుని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మంత్రి పొన్నం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆహ్వాన పత్రిక ఇచ్చి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈనెల 9న జరిగే కార్యక్రమానికి తప్పుకుండా రావాలంటూ పిలిచారు. ప్రజాపాలన విజయోత్సవాలు, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, భారాస అధినేత కేసీఆర్‌ను ప్రభుత్వం ఆహ్వానించింది. హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్.. రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను, దిల్‌కుషా అతిథిగృహంలో కిషన్‌రెడ్డిని కలిసి ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వానపత్రాలు అందజేశారు.



# రాష్ట్రంలో నారయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలను రద్దు చేయాలి.

- విద్యార్థుల ఆత్మహత్యలపై సమగ్ర విచారణ జరిపించాలి.
- విద్యాసంస్థలతో ఇంటర్ బోర్డు అధికారులు మిలాఖత్.
- విద్యా సంస్థలపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలి.
- ఆంధ్రప్రదేశ్ మంత్రి నారయణ ఘటనలపై సమాధానం చెప్పాలి.
- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్.
- ఇంటర్ బోర్డు కార్యాలయం ముట్టడి.




**వేగుచుక్క న్యూస్,హైదరాబాద్:**

తెలంగాణ రాష్ట్రంలో నారయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలను రద్దు చేయాలని, అక్కడ వరుసగా జరుగుతున్న

విద్యార్థుల ఆత్మహత్యలపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఈ విద్యా సంస్థలపై విజిలెన్స్ దాడులు నిర్వహించాలని, అనుమతులు లేకుండా నడుస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇంటర్ బోర్డు అధికారులు కార్పొరేట్ విద్యాసంస్థలతో మిలాఖత్ కావడంపై విజిలెన్స్ దాడులు జరిపి ఇంటర్ అధికారుల అవినీతి పై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ మేరకు భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శనివారం నాంపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయం ముట్టడించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.ఎల్. మూర్తి, టి. నాగరాజు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో కార్పోరేట్ నారయణ, శ్రీ చైతన్య విద్యాసంస్థలలో విద్యార్థులు వరుసగా ఆత్మహత్యలు చేసుకుంటున్న ఇంటర్ అధికారులు, ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ఫీజుల కోసం వేధింపులు, ర్యాంకులు, మార్కులు కోసం తీవ్ర ఒత్తిడి కల్గించడం, ఉదయం నుండి రాత్రి వరకు చదువులు, రివిజన్ పేరుతో ఒత్తిడి పెంచి మార్కెట్ మాయజాలం

మిగతా 2లో


వేగుచుక్క

# యువతకు ఉద్యోగాలిచ్చి రుణం తీర్చుకుంటున్నాం

నల్గొండ,డిసెంబర్7(ఆర్ఎన్ఎ): ఈ ఏడాది కాలంలో కేసీఆర్ ఏనాడైనా ప్రతిపక్ష నేతగా తన పాత్రను పోషించారా? బీఆర్ఎస్ హయాంలో తమ ఎమ్మెల్యేలను లాక్కుంటే వెనుకడుగు వేయకుండా పోరాడామని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గెలిస్తే ఉప్పొంగిపోవడం... ఓడితే కుంగిపోవడం కేసీఆర్ స్థాయికి తగదన్నారు. తాను గతంలో ఎమ్మెల్యేగా ఓడిపోయినప్పటికీ ప్రజల్లోనే ఉండి ఎంపీగా గెలిచానన్నారు. కానీ కేసీఆర్ ఒక్కసారి ఓడిపోతే కుంగిపోయి ఫాంహౌస్‌లోకి వెళ్లారని ఎద్దేవా చేశారు. నల్గొండలో నిర్వహించిన కాంగ్రెస్ విజయోత్సవ సభలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ గాలి బ్యాచ్‌ను తమ పైకి వదిలి వెళ్లారని మండిపడ్డారు. ప్రభుత్వం ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా వద్దంటున్నారని, అలా చేస్తే తెలంగాణ ముందుకు ఎలా వెళుతుందని ప్రశ్నించారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా నిధులు వేస్తామని... రైతుల ఖాతాల్లో డబ్బులు పడుతుంటే బీఆర్ఎస్ నేతల గుండెలు లబ్‌డబ్ అంటూ కొట్టుకోవాలన్నారు. రైతులు సన్నాలు పండించాలని విజ్ఞప్తి చేశారు. ఎయిర్ పోర్టుకు కూతవేటు దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. మూసీ ప్రక్షాళన చేస్తానంటే బీఆర్ఎస్ నాయకులు వద్దంటున్నారని, కానీ అనుభవం కలిగిన కేసీఆర్ ఈ అంశంపై తన వైఖరిని చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రక్షాళన వద్దంటే బొంద పెడతారని హెచ్చరించారు. బీజేపీ నేతలు కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్‌కు తాను ఒక్కటే మాట చెబుతున్నానని, మీరు మారాలని, ఆలోచన చేయాలని సూచించారు. ఆ దొంగల దోస్తీ చేస్తే... ఆ దొంగల మాటలు పట్టుకుంటే మీరు కూడా అలాగే తయారవుతారన్నారు. మీరు దొంగల బండి ఎక్కితే మీపై ఉన్న గౌరవం కూడా పోతుందన్నారు. ఏడాది పాలనలోనే తాము రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేశామని, ప్రధాని మోదీ కానీ, కేసీఆర్ కానీ అలా చేశారా? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమంలో నల్గొండ పాత్ర మరువలేనిదన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానం చేసుకున్న శ్రీకాంతచారి నల్గొండ జిల్లాకు చెందిన




వాడేనన్నారు. నల్గొండలో అడుగుపెట్టినప్పుడు సాయుధ రైతాంగ పోరాటం గుర్తుకువస్తుందన్నారు. నల్గొండలో కృష్ణాజలాలు ప్రవహిస్తే ఫ్లోరైడ్ సమస్య తీరుతుందని ప్రజలు భావించారన్నారు. కాంగ్రెస్ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులు కేసీఆర్ హయాంలో నిలిచిపోయాయని విమర్శించారు. ఉమ్మడి ఏపీ పాలనలో కంటే కేసీఆర్ పాలనలోనే నల్గొండకు ఎక్కువ అన్యాయం జరిగిందని మండిపడ్డారు. నల్గొండకు కృష్ణా జలాలు తీసుకొచ్చి నేలను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. వరి వేస్తే ఉరేసుకున్నట్లేనని కేసీఆర్ గతంలో అన్నారని, కానీ తాము మాత్రం మద్దతు ధరతో పాటు రూ.500 బోనస్ ఇచ్చామన్నారు. మూడ్రోజుల్లోనే రైతులకు ధాన్యం డబ్బులు చెల్లిస్తున్నట్లు చెప్పారు. అత్యధిక ధాన్యాన్ని ఉత్పత్తి చేసి తెలంగాణ రికార్డ్ సృష్టించిందన్నారు. నల్గొండ జిల్లా భూముల్ని తడిపేందుకు కృష్ణమ్మ బిరబిరా తరలివచ్చే తరుణం ఆసన్నమైంది. 17 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత..



నార్కట్‌పల్లిలోని బ్రాహ్మణ వెల్లెంల ఉదయ సముద్రం ఎత్తిపోతల పథకం ప్రారంభానికి సిద్ధమైంది. నల్గొండ జిల్లాలోని 4 నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీరందించే ఈ ప్రాజెక్టని.. సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యాదాద్రి థర్మల్ స్టేషన్ లోని 800 మెగా వాట్ల యూనిట్ -2 ను ప్రారంభించి జాతికి అంకితం ఇచ్చారు. ఈ నేపథ్యంలో అక్కడి ఫోటో ప్రదర్శనను తిలకించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం రేవంత్ భట్టి విక్రమార్క, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ఎంపీ రఘువీర్ రెడ్డి, విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. నల్గొండ, నకిరేకల్, మునుగోడు, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని లక్ష ఎకరాలకు సాగు నీరందించడమే కాదు.. 107 గ్రామాలకు తాగునీరందించే ఈ ప్రాజెక్ట్‌కి..

ఇప్పటికే ట్రయల్ రన్ పూర్తయింది. 2 మోటార్ల ద్వారా రిజర్వాయర్‌లో 70 శాతం నీటిని నింపారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రాజెక్ట్‌ని ప్రారంభించడంతో పాటు రిజర్వాయర్ దగ్గర ప్రత్యేక పూజలు చేశారు.

# రాష్ట్రంలో నారాయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలను రద్దు చేయాలి.



కోసం విద్యను వ్యాపారంగా మార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక వైపు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి రకరకాల పేర్లతో కోట్ల రూపాయల ఫీజులను వసూళ్లు చేస్తున్నారని అన్నారు. మరో వైపు గాలి ఆడని అపార్టుమెంటులో తరగతులను నిర్వహిస్తూ ర్యాంకుల పేరిట విద్యార్థులను తీవ్ర ఒత్తిడి, లెక్చరర్ వేధింపులు పెరిగాయని అన్నారు. దీనితో కొంత మంది విద్యార్థులు ఒత్తిడి భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పక్కా రాష్ట్రంలో మంత్రిగా ఉండి, ప్రజా జీవితంలో ఉన్న మంత్రి నారాయణ తన విద్యాసంస్థలలో విద్యార్థులు చనిపోతున్న కనీసం స్పందించడం లేదని ,తన సంస్థలలో చనిపోతున్న విద్యార్థుల మరణాలకు భాధ్యత వహించి రాజీనామా చేయాలని, ఒకవేళ తను రాజీనామా చేయకుంటే చంద్రబాబు తన క్యాబినెట్ నుండి భర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

**నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు ప్రారంభం.**

నారాయణ, శ్రీచైతన్య విద్యాసంస్థలు ఇప్పటికే పదవ తరగతి పూర్తి కానీ విద్యార్థులను రాయితీలు ఇచ్చి మరీ అడ్మిషన్లు చేస్తున్నారని, నిబంధనలకు విరుద్ధంగా అడ్మిషన్లు చేస్తున్న ఈ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఇంటర్ అధికారులు తక్షణమే హైలెవెల్ కమిటీని ఏర్పాటు చేసి, అనుమతులు లేకుండా నడుస్తున్న క్యాంపస్ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెసిడెన్షియల్ పద్దతిలో ప్రభుత్వం అనుమతి ఇవ్వకుండానే హస్టల్స్ పెట్టి లక్షలాది రూపాయలు ఫీజులను వసూళ్లు చేస్తున్నారని, ఈ ఫీజులపై తక్షణమే ఐటి దాడులు చేయాలని వారు కోరారు.

**విచారణ జరుపుతాం: ఇంటర్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్య.**

అనంతరం తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు డైరెక్టర్ కృష్ణ ఆదిత్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కృష్ణ ఆదిత్య మాట్లడుతూ, ఖచ్చితంగా కార్పోరేట్ కళాశాలలపై ఒక టీమ్ వేసి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు దామెర కిరణ్, కె.అశోక్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు లెనిన్ గువేరా, నాయకులు చరణశ్రీ, శ్రీమాన్, నాగేందర్, గుండె శివ, స్టాలిన్, లిఖిత్ కుమార్, విఘ్నేష్,మనోజ్, అరుణ్,లక్ష్మణ్, భగత్ తదితరులు పాల్గొన్నారు.

# మీ పోరాటానికి అండగా ఉంటాం

హైదరాబాద్: వికారాబాద్ జిల్లాలోని లగచర్ల భూసేకరణ బాధితులు భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని తెలంగాణ భవన్లో కలిసి, తాము ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. తనను కలిసిన ఫార్మా సిటీ భూ సేకరణ బాధితుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పోరాటంలో వారికి అండగా ఉంటామని కేటీఆర్ భరోసా ఇచ్చారు. ప్రభుత్వం వేధింపులను మానుకొని బాధితుల డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లగచర్లలో భూసేకరణ రద్దు అయ్యేదాకా తమ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని, ఈ పోరాటం కొనసాగుతుందని కేటీఆర్ వారికి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భూసేకరణ బాధితులపై అన్యాయంగా పెట్టిన కేసులన్నింటినీ భేషరతుగా వెనక్కి తీసుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. పోలీసుల ద్వారా బాధిత కుటుంబాలను వేధించడం మానుకోవాలన్నారు. ప్రజలకు అండగా ఉండాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఇలా చేయడం తగదన్నారు.




వికారాబాద్ జిల్లా ఎస్పీకి ఫోన్ చేసిన మాట్లాడిన కేటీఆర్, బాధితులపై పెట్టిన అక్రమ కేసుల పేరుతో పోలీసు వేధింపులను నిలిపివేయాలని కోరారు.అసెంబ్లీ సమావేశాల్లో లగచర్ల భూ సేకరణ బాధితుల డిమాండ్లను లేవనెత్తుతామని కేటీఆర్ తెలిపారు. భూముల కోసం న్యాయమైన పోరాటం చేస్తున్న బాధితులపై అక్రమ కేసులు పెట్టడం దారుణమన్నారు. గిరిజనులు, పేద రైతుల హక్కుల పరిరక్షణ కోసం బీఆర్ఎస్ బాధితుల తరపున నిలబడుతుందని స్పష్టం చేశారు. లగచర్ల బాధితులు చేసిన పోరాటంకు తలవంచి ప్రభుత్వం దిగి వచ్చిందని, నోటిఫికేషన్ రద్దు చేసుకుందన్నారు. కానీ మరోసారి అవే భూములను పారిశ్రామిక కారిడార్ పేరుతో సేకరించడం మానుకోవాలని, నోటిఫికేషన్‌ను పూర్తిగా రద్దు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ప్రజల అభ్యర్థనల మేరకు ప్రభుత్వం ఇకనైనా నోటిఫికేషన్‌ను ఉపసంహరించుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన భూములను వదిలి, సీఎం రేవంత్ రెడ్డి కుటుంబానికి చెందిన వెల్దండలో ఉన్న 500 ఎకరాల భూములను సేకరించి ఫార్మా పరిశ్రమల కోసం ఉపయోగించాలని కేటీఆర్ సూచించారు. గిరిజనుల భూములు గుంజుకోవడం రేవంత్ రెడ్డి సర్కార్ దుర్మార్గానికి నిదర్శనమని మండిపడ్డారు. జైల్లో ఉన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి వంటి వారి తరపున, అక్రమంగా కేసులతో జైల్లో ఉన్న బాధితుల తరపున, న్యాయపోరాటానికి బీఆర్ఎస్ అండగా ఉంటుందని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం లగచర్లలో ఫార్మాసిటీ కోసం భూముల సేకరణ మొదలుపెట్టింది. ఈ క్రమంలో లగచర్లకు వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులపై ప్లాన్ ప్రకారం దాడి జరిగింది. వారి వాహనాలపై రాళ్లతో దాడి చేసి అద్దాలు ధ్వంసం చేశారు. ఈ క్రమంలో కేసు నమోదు చేసిన పోలీసులు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని, మరికొందర్ని అరెస్ట్ చేసి దర్యాప్తు చేపట్టింది. నిందితులు సంగారెడ్డి జైలులో ఉన్నారు. రైతులు ధర్నాలు, ఆందోళన చేయడంతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం ఫార్మా సిటీ నోటిఫికేషన్ రద్దు చేసింది. అక్కడ ఇండస్ట్రీయల్ కారిడార్ వస్తుందని, ఫార్మా సిటీ కాదని మరో కొత్త నోటిఫికేషన్ ఇవ్వడంతో రైతుల పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది.

# స్కూల్ బాత్‌రూంలో యాసిడ్?

**రక్తపు వాంతులు చేసుకున్న విద్యార్థులు**

**చింతల్ లోని శ్రీచైతన్య పాఠశాలలో ఘటన**



**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలోని చింతల్‌లో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మూడో అంతస్తులో ఉన్న బాత్?రూంలో కిందపడిన యాసిడ్? బాటిల్? ఘాటు వాసన రావడంతో విద్యార్థులు రక్తపు వాంతులు చేసుకున్నారు. తల్లిదండ్రులకు తెలియకుండా విద్యార్థులను స్కూల్? యాజమాన్యం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించింది. సకాలంలో స్పందించి వైద్యం అందించడంతో విద్యార్థులు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ విషయం విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియడంతో పాఠశాల ముందు వారు ఆందోళనకు దిగారు. ఈ ఘటనతో హుటాహుటిన పాఠశాలలో ఉన్న విద్యార్థులను శ్రీ చైతన్య యాజమాన్యం ఇంటికి పంపించింది. 40 నుంచి 50 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైనట్లు వైద్యులు తెలిపారు. ప్రస్తుతానికి పల్స్ ఆసుపత్రిలో కొందరు విద్యార్థులు చికిత్స పొందుతున్నారు. మరికొంద మంది విద్యార్థులను ప్రాణాధార ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స అందిస్తున్నారు. పాఠశాల ముందు ఏబీవీపీ విద్యార్థి సంఘాల నేతలు ఆందోళనకు దిగారు.విద్యార్థులు తెలిపిన వివరాల ప్రకారం, కుత్బుల్లాపూర్?లోని చింతల్? శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉదయం 10.30 గంటల ప్రాంతంలో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. పాఠశాల భవనం మూడో అంతస్తులో 7,8 తరగతుల విద్యార్థులు తరగతి గదిలో చదువుకుంటున్నారు. అదే సమయంలో బాత్? రూం శుభ్రం చేసేందుకు వాడే యాసిడ్? బాటిల్?తో క్లాస్? రూమ్? గోడలు శుభ్రం చేయడంతో ఘాటైన వాసనలు చెలరేగి, శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారింది. దాదాపు 40 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఘాటైన వాసన తట్టుకోలేక కొందరు విద్యార్థులు రక్తంతో వాంతులు చేసుకున్నారు.తల్లిదండ్రులకు కనీస సమాచారం ఇవ్వకుండా విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ఆసుపత్రికి తరలించారు. కొందరు తీవ్ర అస్వస్థతకు గురవ్వడంతో ఐసీయూలో చికిత్స పొందుతున్నారు. మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు, తమ పిల్లలకు ఇంత ఇబ్బంది కలుగుతున్నా, కనీసం సమాచారం ఇవ్వకపోగా జరిగిన విషయాన్ని దాచిపెట్టి ప్రిన్సిపల్? ఏం కాలేదన్నట్లుగా వ్యవహరిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల సమయం ముగియక ముందే పిల్లలను ఇంటికి పంపించడంతో కొందరు తల్లిదండ్రులు ఏం జరిగిందో తెలియక అయోమయంలోకి వెళ్లిపోయారు. సాయంత్రం వరకు కొందరు విద్యార్థులు చికిత్స తీసుకొని, ప్రాణాపాయం లేదని వైద్యులు తెలపడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

# చెరువులోకి దూసుకెళ్లిన కారు.. ఐదుగురు యువకుల జల సమాధి

**హైదరాబాద్ :**

యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం లో శనివారం తెల్లవారుజామున ఘోరమైన సంఘటన చోటుచేసుకుంది. పోచంపల్లి మండలం జలాల్పూర్ చెరువులోకి కారు దూసుకెళ్లడంతో ఐదుగురు యువకులు జల సమాధి అయ్యారు. వివరాల ప్రకారం.. హైదరాబాదులోని హయత్ నగర్ ఆర్టీసీ కాలనీకి చెందిన యువకులు ఎల్బీనగర్ నుంచి పోచంపల్లి వెళ్తుండగా తెల్లవారుజామున మంచు ఉండడంతో కారు అదుపుతప్పి జలాల్పూర్ మూలమలుపు వద్ద చెరువులోకి దూసుకెళ్లింది. ఈ సంఘటనలో ఐదుగురు యువకులు జల సమాధి కాగా ఒకరు ప్రమాదం నుంచి బయటపడ్డారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాలను వెలికి తీశారు. మృతులను వంశీ గౌడ్, దినేష్, హర్ష, బాలు, వినయ్ గౌడ్ గా గుర్తించారు. మీరంతా 22 నుంచి 25 సంవత్సరాల మధ్య వయసు ఉన్నవారే. మణికంఠ అనే యువకుడు క్షేమంగా బయటపడ్డారు. శనివారం తెల్లవారు జామున వంశీ కారు డ్రైవింగ్ చేస్తుండగా 4.30 గంటలకు ఈ ప్రమాదం సంభవించినట్లు మణికంఠ పేర్కొన్నారు. ప్రమాద సమయంలో కారు వేగంగా ఉందని, రెండు పల్టీలు కొట్టి చెరువులో పడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సిఎస్ శాంతి కుమారితో కెప్టెన్ అజయ్ భేటీ

**హైదరాబాద్:**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని డా.బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఇండియన్ ఎయిర్ ఫోర్స్ గ్రూప్ కెప్టెన్ అజయ్ దాశరథి శనివారం మర్యాద పూర్వకంగా కలిసారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా ఆదివారం సాయంత్రం ట్యాంక్ బండ్ వద్ద ప్రత్యేక ఎయిర్ షో ఆయన నేతృత్వంలో జరగనున్నది.



# తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుపై

**హైదరాబాద్:** తెలంగాణ తల్లి విగ్రహ వివాదం ముదురుతూనే ఉంది. బతుకమ్మ లేకుండా తెలంగాణ తల్లి విగ్రహాన్ని రూపొందించిన కాంగ్రెస్ ప్రభుత్వంపై మేధావులు గళం విప్పుతున్నారు. రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నారు. నూతన తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటుపై ప్రముఖ రచయిత జూలూరి గౌరీ శంకర్ హైకోర్టును ఆశ్రయించారు. డిసెంబర్ 9న సచివాలయం వద్ద తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలని పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ తల్లి విగ్రహంలో మార్పులను తెలంగాణ ప్రజలు, మేధావులు, రచయితలు,కవులు, కళాకారులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. విగ్రహంలో మార్పులు అంటే తెలంగాణ అస్తిత్వం జరుగుతున్న దాడిగా తెలంగాణ సమాజం భావిస్తుంది.

తెలంగాణ తల్లి విగ్రహం రూపం మార్చడంతో రాష్ట్ర ప్రజల మనోభావాలు దెబ్బతింటాయని పిటిషనర్ పేర్కొన్నారు. ఈ పిల్ ప్రస్తుతం హైకోర్టు రిజిస్ట్రీ పరిశీలనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఈనెల 9న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సచివాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారని తెలిసిందే.

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన చేసిన రోజు, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ పుట్టినరోజు కావడంతో ఆ సందర్భాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించాలని నిర్ణయించింది. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా మన తెలంగాణ తల్లి విగ్రహం ఉందని రాష్ట్ర ప్రభుత్వ పెద్దలు, కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. కాగా, రాష్ట్ర సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ పండుగను సూచించే పాత విగ్రహాన్ని మార్చి, కాంగ్రెస్ తల్లి విగ్రహం పెడుతున్నట్లుగా ఉందని బీఆర్ఎస్ నేతలు మండిపడుతున్నారు. అచ్చమైన తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా తెలంగాణ తల్లి విగ్రహం ఉంది. అందులో మీరు ఈ లక్షణాలు గుర్తించాలి 1. తెలంగాణ ఆడబిడ్డల కట్టు, బొట్టు ఉట్టిపడేలా ప్రసన్న వదనంతో ఉండే నిండు రూపం. 2. చూడగానే

**రేవంత్ రెడ్డి చర్యను తీవ్రంగా ఖండిస్తున్నా**
**డిసెంబర్ 9న తెలంగాణ తల్లి విగ్రహ ప్రతిష్టను ఆపాలి**
**ప్రముఖ రచయిత జూలూరి గౌరీశంకర్**
**హైకోర్టును ఆశ్రయించిన జూలూరి గౌరీశంకర్**
**ప్రజల మనోభావాలు దిబ్బతింటాయని పిటిషన్**
**విగ్రహ ప్రతిష్ట నిలిపివేసేలా ఆదేశాలు ఇవ్వాలని వినతి**
**హైకోర్టు తీర్పుపై సర్వత్రా ఉత్కంఠ!**

తెలంగాణ తల్లి మన ఇంటి ఆడబిడ్డ అవతారం ఎత్తినట్లుగా కనిపించే ముఖం. 3. మెడలో బంగారు తీగ - ఎన్ని ఆభరణాలున్నా, తెలంగాణ ఆడబిడ్డలు మెడలో ఈ తీగను తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా, ఎంతో ఇష్టంగా ధరిస్తారు. 4. కుడి చేతితో తెలంగాణ ప్రజలకు అభయహస్తం చూపుతూ, ఎడమ చేతిలో తెలంగాణలో పండించే ముఖ్యమైన పంటలను ధరించి, రాష్ట్రంలో వ్యవసాయానికి గల ప్రాముఖ్యతను చాటి చెబుతుంది. తెలంగాణ గ్రామీణ జీవన విధాన ప్రాముఖ్యతను, రాష్ట్ర ఆర్థిక ప్రగతికి మూల స్తంభమైన వ్యవసాయంలో ఆడబిడ్డల ప్రాముఖ్యతను చాటుతోంది 6. వస్త్రధారణలోని ఆకుపచ్చని రంగు పచ్చని పంటలను, ఎరుపు రంగు చాకలి ఐలమ్మలాంటి తెలంగాణ ధీర వనితల పోరాటానికి సంకేతం. 7. తెలంగాణ తల్లిని బిడ్డలందరూ



తమ గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నట్లుగా తెలిపే విగ్రహ పీఠం. 8. విగ్రహ పీఠంలో, తెలంగాణ తల్లికి దాస్య విముక్తి కల్పించిన తెలంగాణ బిడ్డల పోరాటాలకు ప్రతీకగా బిగిసిన పిడికిళ్లు. 9. రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు ప్రతిరూపంగా తెలంగాణ తల్లి విగ్రహం.

వేగుచుక్క

# నలంద ప్రీ స్కూల్లో ఘనంగా 'ఫ్రూట్ డే' ఫెస్టివల్












**వేగుచుక్క న్యూస్, ఆర్మూర్, డిసెంబర్ 7:**

పట్టణంలోని మామిడిపల్లిలో గల నలంద ప్రీ స్కూల్ లో శనివారం ఫ్రూట్ డే ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఫ్రూట్ ఫెస్టివల్ లో నర్సరీ, పిపి1, పిపి2 విద్యార్థిని, విద్యార్థులు రకరకాల పండ్లను తీసుకురావడంతో పాటు, పండ్ల రంగులను పోలీన వస్త్రాలంకరణ వచ్చారు. పండ్ల యొక్క ప్రాముఖ్యతలు, వాటి తినడం వల్ల కలిగే ప్రయోజనల గురించి వచ్చిన తల్లిదండ్రులకు, విద్యార్థులకు ఉపాద్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండంట్ ప్రసాద్, ప్రిన్సిపాల్ సాగర్, ఫ్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు సౌమ్య, జ్యోతి, అరుంధతి, మమత, శ్రావణి, నవనీత అపూర్వ, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**తల్లిదండ్రులతో ఉపాధ్యాయుల సమావేశం**

నలంద ఒలంపియాడ్ స్కూల్ 1 నుంచి 5వ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ఉపాధ్యాయులు సమావేశం నిర్వహించారు. విద్యార్థుల చదువులో ప్రణాళికలు, స్కూలు అకాడమిక్స్ గురించి తల్లిదండ్రులకు వివరించారు. అలాగే తల్లిదండ్రుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ, నేటి సమాజంలో ఆధునిక విద్య ప్రమాణాలను పాటించి విద్యానభ్యసించడం ఎంతో గర్వకారణం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండంట్ ప్రసాద్, ప్రిన్సిపాల్ సాగర్, ఒలంపియాడ్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.







## సైన్స్ ఫేర్ లో "కాకతీయ" విద్యార్థుల ప్రతిభ.

**జిల్లాలో ఫస్ట్ ప్లేస్, రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ కు ఎంపిక.**

**విద్యార్థులను అభినందించిన పాఠశాల చైర్ పర్సన్ విజయలక్ష్మీ.**








**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 7:**

జిల్లా కేంద్రంలో విద్యా శాఖ ఆధ్వర్యంలో జరిగిన సైన్స్ ఫేర్ లో కాకతీయ హైస్కూల్ కు చెందిన విద్యార్థులు జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారు. కాకతీయ స్కూల్ కు చెందిన (కెవోఎస్) దీక్షిత, గ్రీష్మా విద్యార్థినిలు డయాస్టర్ మేనేజ్ మెంట్ సిస్టం ప్రాజెక్టుపై ప్రదర్శన జిల్లాలో మొదటి స్థానంలో నిలిచి రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ కు ఎంపికైందని పాఠశాల చైర్ పర్సన్ విజయలక్ష్మీ తెలిపారు.
ధాన్యం ఆరబోసినప్పుడు వర్షం వస్తే సెన్సర్ తో గుర్తించే ఆటోమెటిక్ గా పైకప్పు వచ్చేలా, వ్యవసాయ క్షేత్రంలోకి పశువులు వస్తే హెచ్చరించేలా, పంటలకు కావాల్సిన తేమ తర్వాత నీటి పంప్ లు ఆగిపోయేలా రూపొందించిన ప్రయోగాలతో రైతుల కష్టాలు తొలగించేందుకు సంబంధిత ప్రదర్శన ఉపయోగపడుతుందని దాని ద్వారా విద్యార్థులు సైన్స్ ఫేర్ లో నిరూపించారు. జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి, రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ కు ఎంపికైన విద్యార్థులకు జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ డీసీఈడి కార్యదర్శి సీతయ్యలు ప్రశంసా పత్రాలను అందజేశారు.

## కేరళ నర్సులపై భారీ కేసులు నమోదు



కొచ్చి: కేరళ నర్సులపై భారీ కేసులు నమోదు అయ్యాయి. కువైట్‌కు చెందిన గల్ఫ్ బ్యాంక్ నుంచి కోట్ల రుణం తీసుకుని ఉడాయించారు. సుమారు 1400 మంది మలయాళీలు.. దాదాపు 700 కోట్ల రుణం తీసుకుని ఎగ్గొట్టినట్లు తెలుస్తోంది. సాలరీ సర్టిఫికేట్లను గ్యారెంటీగా పెట్టి .. గల్ఫ్ బ్యాంక్ నుంచి రుణం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై కేరళలో దర్యాప్తు మొదలైంది. ఈ నేపథ్యంలో గల్ఫ్ బ్యాంక్‌కు చెందిన డిప్యూటీ జనరల్ మేనేజర్ కేరళను విజిట్ చేశారు. లా అండ్ ఆర్డర్ ఏడీజీపీకి ఆయన ఫిర్యాదు చేశాడు. ఆ ఫిర్యాదు ఆధారంగా ఇప్పటికే 10 కేసులు నమోదు చేశారు. ఎర్నాకుళం, కొట్టాయం జిల్లాల్లో ఆ కేసులు నమోదు అయ్యాయి. ఒక్కొక్క నర్సు సుమారు 50 లక్షల నుంచి 2 కోట్ల వరకు రుణం తీసుకున్నట్లు తెలుస్తోంది. గల్ఫ్ బ్యాంక్ కువైట్ షేర్‌హోల్డింగ్ కంపెనీ లో మోసం జరిగినట్లు గుర్తించారు. నిందితుల్లో ఎక్కువ శాతం మంది నర్సులే ఉన్నట్లు తేలింది. డిఫాల్టర్ల వివరాలను పోలీసులకు బ్యాంకు వెల్లడించింది. ఆ వివరాల ఆధారంగా కేసులను రిజిస్టర్ చేస్తున్నారు. మూడు నెలల క్రితం బ్యాంకులో ఫ్రాడ్ జరిగినట్లు గుర్తించారు. తొలుత చిన్న రుణాలను తీసుకుని.. వాటిని సకాలంలో చెల్లించేవారు. దీంతో బ్యాంకు నమ్మకాన్ని గెలుచుకునేవారు. 2020 నుంచి 2022 మధ్య కాలంలో ఈ ఫ్రాడ్ జరిగింది. ఆ తర్వాత భారీ మొత్తంలో లోన్ తీసుకుని .. విదేశాలకు లేదా స్వంత దేశాలకు వెళ్లిపోతున్నట్లు బ్యాంక్ ఆరోపించింది. రుణం తీసుకున్న వారి లోకల్ అడ్రెస్సులు బ్యాంక్ వద్ద ఉన్నాయి. ఆ వివరాలను పోలీసులకు అందజేశారు. చాలా ప్లాన్ ప్రకారం ఫ్రాడ్ జరిగినట్లు గుర్తించిన బ్యాంకు అధికారులు.. ఈ కేసులో దర్యాప్తు కోసం కేరళ పోలీసుల్ని ఆశ్రయించారు.

## స్వల్పకాలంలోనే మూడుసార్లు భూకంపం



**న్యూఢిల్లీ:** హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాన్ని వరుస భూకంపాలు వణికించాయి. మండి జిల్లాలో శనివారం తెల్లవారుజామున 2:26 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించింది. స్వల్ప వ్యవధిలోనే మూడు సార్లు భూమి కంపించింది. రిక్టరు స్కేలుపై భూకంపం తీవ్రత 3.3గా నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ వెల్లడించింది. భూమికి ఐదు కిలోమీటర్ల లోతులో భూకంపం కేంద్రాన్ని గుర్తించినట్లు తెలిపింది. వరుస ప్రకంపనలతో ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. నిద్ర నుంచి ఉలిక్కిపడి లేచి ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే, స్వల్ప స్థాయిలోనే ప్రకంపనలు నమోదు కావడంతో ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం సంభవించలేదు. కాగా, తెలంగాణ రాష్ట్రంలోనూ మరోసారి భూకంపం సంభవించింది. మహబూబ్ నగర్ జిల్లాలోని కౌకుంట్లలో 3.0 తీవ్రతతో భూ ప్రకంపనలు నమోదయ్యాయి.

## 30 ఏళ్లలో 4 లక్షల రైతు ఆత్మహత్యలు

సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ ఇటీవల సమర్పించిన మధ్యంతర నివేదిక దేశం లో నెలకొన్న వ్యవసాయ సంక్షోభాన్ని కళ్ళకు కట్టినట్టు చూపింది. సమస్యల వలయంలో చిక్కుకు న్న అన్నదాతలు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్యల బాట పడుతున్న తీరును ఈ నివేదిక సోదా హరణంగా వివరించింది. అన్నదాతలే గోసతీస్తుంటే వారి మీద ఆధారపడ్డ వ్యవసాయ కార్మికుల కుటుంబాల పరిస్థితి ఎలా బావుంటుందని ప్రశ్నించింది. దేశ వ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మి కుల బలవన్మరణాలు పెరిగిపోతుండటానికి ఇదొక ముఖ్య కారణమని ఆ నివేదిక కుండ బద్దలు కొట్టింది. ఈ పరిస్థితిని తక్షణమే మార్చాలని పేర్కొనడంతో పాటు, దానికి అవసరమైన కనీస చర్యలనూ సూచించింది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడంతో పాటు, దేశ వ్యాప్తంగా తక్షణమే రైతులకు రుణమాఫీ అమలు చేయడం ఈ కమిటీ చేసిన సూచనల్లో అత్యంత కీలకమైనవి. వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను మెరుగుపరచడం, సేంద్రీయ వ్యవసాయాన్ని, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడంతో పాటు వ్యవసాయ కార్మికుల పరిస్థితిని మెరుగుపరిచేందుకు ఉపాధిహామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని చెప్పింది. ఇంత కీలకమైన ఈ సిఫార్సులకు మీడియాలో పెద్దగా ప్రాధాన్యత లభించకపోవడం ఆశ్చర్యకరమైన విషయం. గత నెల రెండవ తేదీన పంజాబ్-హర్యానా హైకోర్టుకు చెందిన రిటైర్డ్ న్యాయమూర్తి నవాబ్‌సింగ్ అధ్యక్షతన ఈ ఉన్నత స్థాయి కమిటీని సుప్రీంకోర్టు ఏర్పాటు చేసింది. వ్యవసాయ రంగాన్ని అధ్యయనం చేసి సాధ్యమైనంత త్వరగా నివేదికను సమర్పించాలని ఈ కమిటీని అత్యున్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీం ఆదేశాల మేరకు పక్షం రోజుల్లోనే ప్రాథమిక పరిశీలనను పూర్తిచేసిన ఈ కమిటీ నవంబర్ 21వ తేదీన మధ్యంతర నివేదికను సమర్పించింది. వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖలకు చెందిన మూడు దశాబ్దాల దేశ వ్యాప్త నివేదికలు, గణాంకాలను ఈ కమిటీ పరిశీలించింది. పంజాబ్-హర్యానా రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి రూపొందించిన ఈ నివేదికలో అనేక షాకింగ్ విషయాలను పేర్కొంది. ముప్పయి సంవత్సరాలలో దేశ వ్యాప్తంగా నాలుగు లక్షల మంది రైతులు, వ్యవసాయ కార్మికులు ఆత్మహత్య చేసుకున్నట్లు ఈ కమిటీ తేల్చింది. నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో డేటా ఆధారంగా ఈ నిర్ధారణకు కమిటీ వచ్చింది. ఇవి అధికారిక లెక్కలే కావడంతో వాస్తవంలో ఈ బలవన్మరణాలు మరింత ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. వ్యవసాయం మీదనే ఆధారపడిన రైతులు రోజుకు 27 రూపాయలు మాత్రమే సంపాదిస్తున్నట్లు కమిటీ తేల్చింది. జాతీయ సర్వేతో పాటు నాబార్డు నివేదికలు, గ్రామీణ భారతంలోని వ్యవసాయ కమతాలు, పశుసంపదకు సంబంధించిన కేంద్ర ప్రభుత్వ రికార్డులను పరిశీలించి రైతుల ఆదాయంపై ఈ నిర్ధారణకు వచ్చిన కమిటీ 'ఇంత తక్కువ ఆదాయంతో జీవనాన్ని కొనసాగించడం అసాధ్యం. ఇదే వారిని ఆత్మహత్యల వైపు నడిపిస్తోంది' అని పేర్కొంది. దేశ వ్యాప్తంగా ఉన్న మొత్తం కార్మికుల్లో 46 శాతం మంది ఇప్పటికీ వ్యవసాయం మీదనే ఆధారపడి ఉన్నారని, ఆదాయంలో వారి వాటా కేవలం 15 శాతమేనని తెలిపింది. వ్యవసాయ కార్మిక కుటుంబాల్లో నిరుద్యోగులుగా ఉన్న వారు, జీతం లేకుండానే కుటుంబం తరపున రెక్కలు ముక్కలు చేసుకుంటున్న వారి సంఖ్య కూడా గణనీయంగానే ఉందని కమిటీ పేర్కొనడం గమనార్హం.





## కింగ్‌ఫిషర్ టవర్స్‌లో ఫ్లాట్‌ను కొనుగోలు

**ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి**

**న్యూఢిల్లీ:** ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి లగ్జరీ అపార్ట్‌మెంట్‌ను కొనుగోలు చేసినట్లు తెలిసింది. బెంగళూరులోని ప్రఖ్యాత కింగ్‌ఫిషర్ టవర్స్‌లో రూ.50 కోట్లు వెచ్చించి విలాసవంతమైన ఫ్లాట్‌ను కొనుగోలు చేసినట్లు సమాచారం. నివేదికల ప్రకారం.. నాలుగు బెడ్‌రూమ్‌ల ఈ ఫ్లాట్ 8,400 చదరపు అడుగుల విస్తీర్ణంలో 16వ అంతస్తులో ఉంది. మొత్తం ఐదు విలాసవంతమైన కార్లను పార్క్ చేసుకోవచ్చు. ముంబైకి చెందిన ఓ వ్యాపారవేత్త నుంచి ఈ ఫ్లాట్‌ను మూర్తి కొనుగోలు చేశారు. కాగా, నాలుగేళ్ల క్రితం నారాయణమూర్తి భార్య సుధామూర్తి అదే కాంప్లెక్స్‌లోని 23వ అంతస్తులో రూ.29 కోట్లతో ఫ్లాట్‌ను కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. కింగ్‌ఫిషర్ టవర్స్ బెంగళూరు నడిబొడ్డున యూబీ సిటీలో ఉంది. ఇది కింగ్ ఫిషర్ అధినేత విజయ్ మాల్యా పూర్వీకుల ఇళ్లు ఉన్న స్థలం. దాదాపు 4.5 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ స్థలాన్ని విజయ్ మాల్యా- ప్రెస్టీజ్ గ్రూప్ రెండు కలిసి అభివృద్ధి చేశాయి. 34 అంతస్తుల కింగ్‌ఫిషర్ టవర్స్‌లో మూడు బ్లాక్‌లు ఉన్నాయి. వీటిలో 81 అల్ట్రా-లగ్జరీ అపార్ట్‌మెంట్‌లు ఒక్కొక్కటి 8,000 చదరపు అడుగుల విస్తీర్ణం కంటే ఎక్కువ స్థలంలో ఉన్నాయి.

# రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ కు "ఎస్ఎస్ఆర్ డిస్కవరి" విద్యార్థులు.

- అభినందించిన విద్యా సంస్థల చైర్మన్ డా.మారయ్యగౌడ్, ప్రిన్సిపాల్ భాస్కర్.






**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 7**

: రెండ్రోజులుగా జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ పోటీలలో నిజామాబాద్ ఎస్ఎస్ఆర్ డిస్కవరి విద్యార్థినిలు అద్భుతమైన ప్రదర్శనలతో జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారు. ఎస్ఎస్ఆర్ డిస్కవరి పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థినిలు జూనియర్ కేటగిరిలోసుబియాఇరం, క్వాయిష్ శర్మ లు డయాస్టర్ మేనేజ్ మెంట్ అనే టీంలో సైన్స్ అండ్ టెక్నాలజి ఫర్ సస్టయినబుల్ ఫ్యూచర్, ఎర్త్ కేర్ అలారం వర్కింగ్ మోడల్ కేటగిరిలో అద్భుతమైన ప్రదర్శనతో జిల్లాలో మొదటి స్థానంలో నిలిచారు. వారిప్రదర్శనను రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ కు ఎంపిక చేశారు. విద్యార్థులకు జిల్లా విద్యాశాఖాధికారులు ప్రశంసా పత్రాలను అందజేశారు. రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ కు ఎంపికైన విద్యార్థినిలను ఎస్ఎస్ఆర్ విద్యా సంస్థల చైర్మన్ డా.మారయ్యగౌడ్, ప్రిన్సిపాల్ భాస్కర్ అభినందించారు.

# విద్యార్థుల మేధస్సును వెలికితీయాలి.

## - ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి.

**వేగుచుక్క న్యూస్, బాన్సువాడ, డిసెంబర్ 7:**



విద్యార్థుల మేధస్సును వెలికితీసినప్పుడే వారు మరింత చురుకుగా మారతారని వ్యవసాయ సలహాదారు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బాన్సువాడలో శనివారం సైన్స్ ఫెయిర్, విద్యా వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మన్ కాసుల బాలరాజ్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, డీఈవో రాజు, జిల్లా సైన్స్ అధికారి సిద్దిరాంరెడ్డి, ఎంఈవో నాగేశ్వరరావు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కుశాల్ తదితరులు పాల్గొన్నారు.

# 11న జీవనభృతి కోసం "ఛలో కలెక్టరేట్".

**బీడి కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలి.**

**బిఎల్ టియూ, ఎఐఎఫ్ టియూ నాయకుల పిలుపు.**




**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, డిసెంబర్ 7:**

బీడి కార్మికులందరికీ ఆంక్షలు లేకుండా జీవన భృతి ఇవ్వాలని, ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రూ" 4016కు జీవన భృతి పెంచి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11 న ఛలో కలెక్టరేట్ కు బిఎల్ టియూ, ఎఐఎఫ్ టియూ నాయకులు పిలుపునిచ్చారు. బీడి కార్మికులు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ మేరకు కామారెడ్డి పట్టణంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ బహుజన బీడి కార్మిక సంఘం (బిఎల్ టీయూ) రాష్ట్ర అద్యకులు యస్. సిద్దిరాములు, రాష్ట ఉపాధ్యక్షులు నాగారపు యెల్లయ్య, శ్రామిక శక్తి తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ (ఎఐఎఫ్ టీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు యస్. అనసూయ, రాష్ట్ర నాయకురాలు తోట వెంకట లక్ష్మి మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం జీవన భృతి అమలుకు 2014 ఫిబ్రవరి 28 కటాఫ్ పెట్టడం వల్ల అనేక మంది కార్మికులకు అన్యాయం జరిగిందని అన్నారు. అందువల్ల కాంగ్రెస్ ప్రభుత్వం ఆంక్షలు ఎత్తివేసి బీడి పరిశ్రమలోని అందరికీ జీవన భృతి ఇవ్వాలని కోరారు. అలాగే కాంగ్రెస్ ఇచ్చిన హామీ మేరకు రూ" 4016 కు జీవన భృతి పెంచి ఇవ్వాలని అన్నారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు పేర్కొన్నారు. బీడీ కార్మికుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, సంవత్సరం గడిచిన నేటికి బీడీ కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేయలేదని, ఈ నెల 9 నుండి జరిగే అసెంబ్లీ సమావేశాల్లో బీడీ కార్మికులకు తగిన బడ్జెట్ కేటాయించి , అందరికీ జీవన భృతి ఇవ్వాలని అన్నారు. ఈ సమావేశంలో ఆయా సంఘాల నాయకులు కే. గంగ మణి, గంగాధర్, కళావతి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలి.

- నుడా ఛైర్మన్ కేశ వేణు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 7:**



అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని నుడా ఛైర్మన్ కేశ వేణు హితవు పలికారు. శనివారం ఆయన జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాపాలన సాగిస్తుంటే బస్మాసుర హస్తం అని వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వన్ టైం వండర్‌గా గెలిచిన ఎమ్మెల్యే ధన్‌పాల్ అని ఎద్దేవా చేశారు. అధికారంలోకి రాగానే 80 శాతం హామీలను అమలు చేసిన ఘనత రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రితో సన్నిహితంగా ఉండి నిధులు తీసుకురావాల్సింది పోయి ఎమ్మెల్యే నిత్యం విమర్శలు చేయడం సరికాదున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేసిన రోడ్డు పనులను తానే చేశానని ధన్‌పాల్ చెప్పుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఎంపీ అర్వింద్ నిజామాబాద్‌ను స్మార్ట్ సిటీగా ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.

# నిజాంసాగర్ కు పూర్వ వైభవం తీసుకువస్తాం.





**పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతాం.**

**టూరిజం ప్రమోషన్ లో భాగంగా నిజాం సాగర్ ప్రాజెక్ట్ ను సందర్శించిన మంత్రి జూపల్లి కృష్ణారావు.**




**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, డిసెంబర్ 7:**

వందేండ్ల చరిత్ర కలిగిన నిజాంసాగర్ పర్యాటక కేంద్రానికి పూర్వ వైభవం తీసుకొచ్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటక ప్రమోషన్ లో భాగంగా మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం నిజాంసాగర్ ప్రాజెక్టు ను సందర్శించారు. నిజాంసాగర్‌లో ప్రాచీన కట్టడాలైన గోల్‌బంగ్లా, గుల్‌గస్త్ బంగ్లా, వీఐపీ గార్డెన్, స్విమ్మింగ్ పూల్, తదితర కట్టడాలను జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావుతో కలిసి పరిశీలించారు. పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలను సంబంధిత అధికారులతో చర్చించారు. నిజాంసాగర్ జాలాశాయంతో పాటు పరిసరాల ప్రాంతాల అభివృద్ధికి 12 ఎకరాల స్థలాన్ని పర్యాటక అభివృద్ధి సంస్థకు రెవిన్యూ శాఖ అప్పగించినట్లు అధికారులు మంత్రికి వివరించారు. ప్రాజెక్ట్ సందర్శనకు వచ్చే పర్యాటకులకు జలాశయంలో ఆహ్లాదం కోసం బోటింగ్, జలాశయం దిగువన కాటేజీలు, ఉద్యానవనం, చిన్న పిల్లల పార్కు తదితర సౌకర్యాలు అందుబాటులో తీసుకువచ్చేందుకు ప్రణాళిక లు రూపొందించాలని అధికారులకు సూచించారు. అనంతరం నిజంసాగర్ హైడ్రో పవర్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఉమ్మడి నిజామాబాద్ జిల్లాల వరప్రదాయిని నిజాంసాగర్ ప్రాజెక్టు పర్యాటక ప్రదేశాలు అద్భుతంగా ఉందని, వందేండ్లు గడిచిన చెక్కుచెదరలేదని అన్నారు. మూడు కాలాలు ఎప్పుడు నిండుకుండలా ఉన్న నిజాంసాగర్ జలాశయం పర్యాటక అభివృద్ధికి అపారమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు ప్రభుత్వ- ప్రైవేట్ భాగస్వామ్యంతో పీపీపీ) ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పర్యాటక ప్రదేశాలను అభివృద్ధి చేసేందుకు త్వరలోనే నూతన పర్యాటక పాలసీ అమల్లోకి తెస్తామని వెల్లడించారు.

**కౌలాస్ కోటను సందర్శించిన మంత్రి జూపల్లి**

అత్యంత ప్రాచీన చరిత్ర కలిగిన కౌలాస ఖిల్లాను పరిరక్షించడంతో పాటు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జుక్కల్ మండలంలోని కౌలాస్ ఖిల్లా (కోట)ను ఎంఎల్ఏ తోట లక్ష్మీకాంతరావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్, కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, తదితరులతో కలిసి మంత్రి జూపల్లి కృష్ణారావు శనివారం సందర్శించారు. కోటలోని ప్రాముఖ్యత కలిగిన ఆనవాళ్లపై మంత్రి ఆరా తీశారు. కోటను తిలకించేందుకు నిత్యం పర్యాటకులు వస్తుంటారని, సెలవు దినాల్లో పర్యాటలకు సంఖ్య రెట్టింపుగా ఉంటుందని, మూడు రాష్ట్రాల ( కర్నాటక, మహారాష్ట్ర, తెలంగాణ ) సరిహద్దులో ఉన్న ఈ ప్రాంతాన్ని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే లక్ష్మీకాంత రావు మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ ఎంతో ప్రసిద్ధి చెందిన కౌలాస్ కోట ఇప్పటికీ చెక్కు చెదరలేదని, ఈ కోటను అభివృద్ధి చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు. దీనిపై సమగ్ర ప్రతిపాదనలు రూపొందించి, నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, సబ్ కలెక్టర్ కిరణ్మయి, పర్యాటక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సాయుధ దళాల పతాక దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన కలెక్టర్.

**వేగుచుక్క న్యూస్,నిజామాబాద్, డిసెంబర్ 07**



సాయుధ దళాల పతాక దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి చేపట్టిన ర్యాలీని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జెండా ఊపి ప్రారంభించారు. మాజీ సైనికులు, సైనికులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ఉద్దేశించిన సహాయ నిధికి విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ సీ సీ క్యాడెట్లు, ఆర్మీ అధికారులు, సిబ్బంది జిల్లా పాలనాధికారికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి, గౌరవ వందనం సమర్పించారు. అదనపు కలెక్టర్ అంకిత్ తో పాటు కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులు సైనిక సంక్షేమ నిధికి తమవంతుగా విరాళాలు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దేశ రక్షణ కోసం సాయుధ దళాలకు చెందిన సైనికులు తమ ప్రాణాలను లెక్క చేయకుండా కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ, రేయింబవళ్లు శ్రమిస్తున్నారని అన్నారు. వారి కృషి వల్లే మనమంతా ప్రశాంత వాతావరణంలో దైనందిన జీవనాలు వెళ్లదీస్తున్నామని అన్నారు. సైనికుల త్యాగాలను ప్రతి పౌరుడు గుర్తిస్తూ, వారి పట్ల, వారి సేవల పట్ల గౌరవభావంతో మెలగాలని, సాయుధ దళాలకు మద్దతుగా నిలువాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ ఇంచార్జ్ అధికారి రమేష్, కార్యాలయ సిబ్బంది సులేమాన్, బదాం గంగామోహన్, ఉమేర్, మాజీ సైనికుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.ప్రసాద్, కార్యదర్శి బి.రవికాంత్, యం.దివాకర్ రెడ్డి, గుజరాతీ మోహన్, అబ్రహం, సుజాత, సరస్వతి, లలిత, లక్ష్మీ, జయశ్రీ, కామారెడ్డి జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు పాపిరెడ్డి, ఉపాధ్యక్షులు సాయిరెడ్డి, మాజీ సైనికుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# విద్యావేత్త "అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి"కి అవకాశం ఇవ్వండి.

**సిరిసిల్ల, వేములవాడ గ్రంథాలయాల్లో వూట్కూరి రవీందర్ రెడ్డి ప్రచారం.**

**వీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ.**





**వేగుచుక్క న్యూస్,సిరిసిల్ల, డిసెంబర్ 7**

ఉద్యోగ, నిరుద్యోగ, విద్యారంగ సమస్యలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉన్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి రానున్న కరీంనగర్- నిజామాబాద్- ఆదిలాబాద్- మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అవకాశం కల్పించాలని ఆయన సోదరుడు ఊట్కూరు రవీందర్ రెడ్డి కోరారు. శనివారం సిరిసిల్ల జిల్లా కేంద్రం, వేములవాడ లో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మద్దతుగా ఆయన ప్రచారం నిర్వహించారు.. జిల్లా గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతి, యువకులకు విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన ఉచిత స్టడీ మెటీరియల్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ పరిధిలోని నాలుగు ఉమ్మడి జిల్లాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, రెండు నెలల తన పర్యటనలో పలు గ్రంథాలయాలను సందర్శించి తన వంతుగా చాలాచోట్ల మౌళిక సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రంథాలయాల బలోపేతానికి కృషి చేస్తున్నారని వెల్లడించారు. దూర ప్రాంతాల నుండి జిల్లా కేంద్రంలోనీ గ్రంథాలయాలకు వచ్చి చదువుకునే నిరుద్యోగుల కోసం చాలా చోట్ల తన సొంత డబ్బులతో మధ్యాహ్న భోజన సౌకర్యం కల్పించినట్టు వెల్లడించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతి యువకులు వీఎన్ఆర్ ఈ క్లాసెస్ ద్వారా ఉచితంగా అందజేసే స్టడీ మెటీరియల్ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇంక ఓటు నమోదు చేసుకోని పట్టభద్రులు డిసెంబర్ 9 లోపు తమ ఓటును నమోదు చేసుకోవాలని, నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేస్తున్న అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

# అవినీతి లేని సమాజాన్ని నిర్మించాలి.

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల పిలుపు.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, డిసెంబర్ 7:**



అవినీతి లేని సమాజాన్ని నిర్మించాలని, అప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయసేవ అధికార సంస్థ చైర్ పర్సన్ సునీత కుంచాల అన్నారు. సమాజంలో అవినీతి అనే విషవృక్షాన్ని పెకిలించాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. అవినీతి వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు శనివారం బహుమతులు, ప్రశంసాపత్రాలను న్యాయమూర్తి అందజేశారు. కాకతీయ ఒలంపియాడ్ విద్యార్థులు ఉమాశ్రీ, అక్షర, దుబ్బ ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని అక్షర తదితరులు బహుమతులు అందుకున్నారు. అనంతరం అవినీతి నిరోధక శాఖకు సహకరించిన ఫిర్యాదుదారులు బాధితులు జిమ్ శ్రీనివాస్ రెడ్డి, అరవింద్ సైతం కు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయసేవ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి పద్మావతి, అవినీతి నిరోధక శాఖ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శేఖర్ గౌడ్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జగన్ మోహన్, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజా వెంకట రెడ్డి, ఏసీబీ ఇన్స్ పెక్టర్లు నగేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.